APTEL/2008/28200

## మే 24న పాలిసెట్

హైదరాబాద్, మే 1 : తెలంగాణ పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (పాలిసెట్) 2024 దరఖాస్తు గడువు పొడిగిస్తూ ఎస్బీటీఈటీ కార్యదర్శి ఎ పుల్లయ్య ప్రకటన వెలువరించారు. రూ.100 ఆలస్యరుసుంతో దరఖాస్తు గడువు మే 30వ తేదీతో ముగియగా.. మే 7వ తేదీ వరకు పెంచినట్లు ఆయన పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వానియోగం చేసుకుని, దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.కాగా పాలీసెట్ ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. ఏప్రిల్ 22వ తేదీతో ఎలాంటి ఆలస్య రుసుం లేకుండా ఆన్‌లైన్‌లో దరఖాస్తు. తాజా ప్రకటనతో రూ.100 ఆలస్య రుసుంతో మే 7వ తేదీ వరకు, రూ.300 ఆలస్య రుసుంతో మే 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఇక మే 24వ తేదీన పాలీసెట్ 2024 పరీక్ష రాష్ట్ర వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో నిర్వహించనున్నారు.


# తెలంగాణ ఫోకస్

తెలుగు దినపత్రిక

ప్రజల తెలంగాణ ప్రతిబింబం


## పొన్నం అవినీతిపరుడు

కరీంనగర్ : కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధులు రాణి రుద్రమాదేవి, సోలంకి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. రాణి రుద్రమదేవి మాట్లాడుతూ కాంగ్రెస్ ఘోర ఓటమి తథ్యమని తెలిసి మంత్రి పొన్నం కాలుగాలిన పిల్లిలా మాట్లాడుతున్నరు. బండి సంజయ్ చేసిన అభివృద్ధి, పోరాటాలను చూసి ఓర్వలేక అవినీతి ఆరోపణలు చేస్తున్నడు. పొన్నం ప్రభాకర్ పెద్ద అవినీతిపరుడు. ఓ ట్రావెల్స్ అధినేత నుండి రూ.కోటిన్నర విలువైన కారును తీసుకున్నది నిజం కాదా? ఎన్టీపీసీ బూడిద నుండి లంచాలు తీసుకున్న ఘనత పొన్నం ప్రభాకర్ దే. బూడిద తీసుకెళ్లే లారీలను ఆపేసి కాంట్రాక్టర్ ను బెదిరించి తొలుత రూ.2 కోట్లు వసూలు చేసిన మాట వాస్తవం కాదా? ఆ డబ్బులు సరిపోలేదని మరో రూ.6 కోట్లు వసూలు చేసింది నిజం కాదా? ఆయనతోపాటు కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఇద్దరు కాంట్రాక్టర్ ను బెదిరించి డబ్బులు వసూలు చేసింది నిజం కాదా? కాంగ్రెస్ పార్టీ అంటేనే స్కాముల పార్టీ కేరాఫ్ స్కాంగ్రెస్.

సంపుటి: 16 సంచిక : 05 కరీంనగర్ గురువారం, మే 02, 2024 ఎడిటర్ : బోనగిరి నర్సింగ్ పేజీలు : 8 రూ. 2 రూపాయిలు

## తెలంగాణలో ఓవైసీ.. అసోంలో అజ్మల్: ప్రియాంక గాంధీ



సిల్చేరు, మే 1: ఆసోం ముఖ్యమంత్రి హిమంత్ బిస్వాస్ శర్మ అత్యంత అవినీతిపరుడైన నాయకుడని కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అభివర్ణించారు. ఆయన పాలనలో మాఫియా రాజ్యం నడుస్తుందని ఆరోపించారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ధుబ్రి లోక్‌సభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రకీబుల్ హుసేన్‌కి మద్దతుగా ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రియాంక గాంధీ మాట్లాడుతూ.. ఈ హిమంత్ బిశ్వాస్ ప్రభుత్వం క్రిమినల్స్‌ను రక్షిస్తుందని మండిపడ్డారు. ఈ ఈశాన్య రాష్ట్రంలో మాఫియా రాజ్యం ఇంకా మనుగడలోనే ఉందన్నారు. ఈ లోక్‌సభ స్థానం నుంచి బరిలో దిగిన ఆల్ ఇండియా యునైటెడ్ డెమెక్రటిక్ ఫ్రెంట్ అధినేత బహయుద్దీన్ అజ్మల్.. మూడు సార్లు ఎంపీగా గెలుపొందారని తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో లాండ్ మాఫియా, సుపారీ మాఫియా, శాండ్ మాఫియా, కోల్ మాఫియాలన్నీ బహిరంగంగానే జరుగుతున్నాయని వివరించారు. ఇవేకాకుండా రాష్ట్రంలో చాలా స్కామ్‌లు జరిగాయిన్నారు. అందులో పీపీఈ కిట్, ప్లైఓవర్, ఆవుల అక్రమ రవాణ తదితర స్కామ్‌లన్నీ ఈ బీజేపీ పాలిత రాష్ట్రంలో చోటు చేసుకున్నాయని ప్రియాంక గాంధీ గుర్తు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రం అసోంలో ఇన్నీ దారుణాలు జరుగుతున్నా.. కేంద్రంలోని నేతలు మాత్రం ఈ ప్రభుత్వంపై పల్లెత్తి మాట మాట్లాడరని ప్రియాంక గాంధీ మండిపడ్డారు. అదేమిటో ఇతర పార్టీల్లో తీవ్ర అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న నేతలు సైతం.. బీజేపీలోకి వెళ్లగానే శుద్దపూసలుగా మారిపోతారంటూ.. సీఎం హిమాంత్ బిశ్వాస్ శర్మ వ్యవహారాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీలో హిమంత్ బిశ్వాస్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఆయనపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయన్నారు. కానీ ఆయన బీజేపీలో చేరగానే అవన్ని మాయమైపోయాయని చెప్పారు. ఇక కర్ణాటకలో హాసన్ ఎంపీ, జేడీఎస్ నేత ప్రజ్వల్ రేవణ్ణ.. దేశం విడిచి వెళ్లడంతో ప్రధాని మోదీ సహకరించారని ఆరోపించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో నేరాల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. అందుకు ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్‌లో 19 ఏళ్ల యువతిపై సామూహిక లైంగిక దాడి జరిగిందని, అలాగే మణిపూర్‌లో చోటు చేసుకున్న ఘటనలను ఈ సందర్భంగా ప్రియాంక గాంధీ సోదాహరణగా వివరించారు.

## బీజేపీ 400 సీట్లకు ధీటుగా కాంగ్రెస్ జాతీయ కనీస వేతనం రూ.400



న్యూఢిల్లీ: అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 'శ్రామిక్ న్యాయ్' హామీని పునరుద్ఘాటించింది. రోజుకు రూ.400 చొప్పున జాతీయ కనీస వేతనం కల్పించడం తమ వాగ్దానమని, ఇదే నిజమైన '400 పార్' అని తెలిపింది. ఈసారి 400 సీట్లు పైమాటేనంటూ బీజేపీ చేస్తున్న నినాదానికి ధీటుగా కాంగ్రెస్ ఈ హామీని తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఇప్పటికే పొందుపరిచింది. కాంగ్రెస్ 'శ్రామిక్ న్యాయ్' హామీని మేడే సందర్భంగా గుర్తుచేసుకోవడం ఎంతో కీలకమని, 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయ్ పాత్ర (మేనిఫెస్టో) కార్మికులకు కచ్చితమైన హామీలను ఇచ్చిందని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ చెప్పారు. శ్రామిక శక్తిని గౌరవించుకునేందుకు ఎంజీఎన్ఆర్ఈజీఏతో సహా కార్మికులకు రోజుకు రూ.400 చొప్పున జాతీయ కనీస వేతనాన్ని అమలు చేస్తుందని భరోసా ఇచ్చారు. ఇదే నిజమై 400 పార్...అని తెలిపారు. బీజేపీ ఇచ్చిన '400 పార్' నినాదం కేవలం రాజ్యాంగాన్ని మార్చే ఉద్దేశంతో ఇచ్చిందేననిని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని మారుస్తామని 1950 నుంచి ఆర్ఎస్ఎస్ చెబుతూనే ఉందన్నారు.

# 'న్యాయపరంగా పోరాటం చేస్తాం'.. నోటీసులపై స్పందించిన సీఎం రేవంత్

## మోడీ, షా నాపై పగబట్టారు





వరంగల్, మే 1 : ప్రధాని మోదీ, అమిత్ షా తనపై పగబట్టి ఢిల్లీలో కేసు పెట్టారని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ కుట్రలను బయటపెడతానంటూ సంచలన ప్రకటన చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జగిత్యాల జిల్లా కోరుట్లలో నిర్వహించిన జన జాతర సభలో ఆయన మాట్లాడారు. గుజరాత్ నుంచి తెలంగాణ గడ్డ మీదకి వచ్చి ఇక్కడి ముఖ్యమంత్రిని బెదిరింపులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఇక్కడ బెదిరించి భయపెట్టిన నిజాం, రాజాకార్లను ఇక్కడి ప్రజలు తరిమికొట్టారని తెలిపారు. 'బలహీన వర్గాలకు దక్కాల్సిన నిధులు, అవకాశాలు రాలేదు. మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ 4 శాతం రిజర్వేషన్లు ఇచ్చింది. రిజర్వేషన్లు రద్దు చేస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఎటు వెళ్లాలి. ఈ అంశంపై నేను ప్రశ్నించాను. దీనిపై మోదీ, అమిత్ షా ఢిల్లీలో కేసు పెట్టారు. ఈడీ, సీబీఐ, ఐటీతోనే కాదు.. ఢిల్లీ పోలీసులతోనే భయపెట్టాలని చూస్తున్నారు. ఈ కేసులకు రేవంత్ భయపడడు. మీ దగ్గర సీబీఐ, ఈడీ, పోలీసులు ఉండొచ్చు. నా వెంట 4 కోట్ల తెలంగాణ ప్రజలు ఉన్నారు. మోదీ గుజరాత్ వ్యక్తిలా వచ్చి మనల్ని తిట్టారు. శపించారు. 5 రోజుల్లో ఇస్తామన్న పసుపు బోర్డు ఐదేళ్లైనా ఇవ్వలేదు. 20 ఏళ్ల నుంచి రాజకీయాల్లో ఎన్నో ఆటు పోట్లు చూశాను. గుజరాత్ నుంచి వచ్చి ఇక్కడ పెత్తనం చేద్దామనుకుంటున్నారు. ఈ ఎన్నికలు తెలంగాణ పౌరుషానికి, గుజరాత్ ఆధిపత్యానికి మధ్య జరుగుతున్న పోటీ. ప్రెస్ మీట్ పెట్టి ఈ కుట్రలను బయటపెడతాను. రాజ్యాంగాన్ని ఎలా మార్చాలని చూస్తుందో వివరిస్తా. రాష్ట్రపతి ప్రసంగంలోనే రాజ్యాంగం మార్పు అంశాన్ని చేర్చారు. దీనికి సంబంధించి అన్ని వివరాలు వెల్లడిస్తాను.' అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.'ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు కొనసాగించాలని చెప్పినందుకు నాపై కేసా.? గుజరాత్ నుంచి వచ్చి నా రాష్ట్ర నడిగడ్డపై నిలబడి సీఎంను బెదిరిస్తారా.? ప్రధాని మోదీ భయపెడితే భయపడడానికి ఇక్కడ ఎవరూ సిద్ధంగా లేరు.' అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగిందని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజల అండతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. ఇప్పుడు జరుగుతున్న లోక్ సభ ఎన్నికలు గతం కంటే చాలా భిన్నమని అన్నారు. రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో 400 స్థానాల్లో బీజేపీ గెలవాలని చూస్తోందని.. తద్వారా దేశాన్ని అమ్మోయాలని చూస్తోందని మండిపడ్డారు. రిజర్వేషన్లకు సంబంధించి అమిత్ షా వీడియోను సర్క్యులేట్ చేశారన్న అభియోగంపై ఢిల్లీ పోలీసులు హైదరాబాద్ గాంధీభవన్‌కు వచ్చి పీసీసీ చీఫ్ హోదాలో ఉన్న రేవంత్ రెడ్డికి నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. తెలంగాణ పీసీసీ అధికారిక ట్విట్టర్ ఖాతాలో వీడియో షేర్ చేసినందున విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఒకటో తేదీన రావాలని అందులో పేర్కొన్నారు. అయితే రేవంత్ రెడ్డి విచారణకు ఢిల్లీకి వెళ్లలేదు. ఢిల్లీ పోలీసుల నోటీసులపై పీసీసీ లీగల్ సెల్ నేతలు సమాధానం పంపించారు. ఈ నోటీసుపై వివరణ ఇచ్చేందుకు నాలుగు వారాల సమయం కావాలని కాంగ్రెస్ లీగల్ సెల్ లేఖలో కోరింది. సీఎంగా ఉన్న రేవంత్ రెడ్డి లోకసభ ఎన్నికల్లో స్టార్ క్యాంపెయినర్‌గా కొనసాగుతున్నారని.. ఎన్నికల ప్రచారంలో చాలా బిజీగా ఉండడంతో విచారణకు రాలేమని సమాధానం పంపారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎక్స్ ఖాతాను నిర్వహించడం లేదని స్పష్టం చేశారు. ఢిల్లీ పోలీసుల నోటీసులపై పీసీసీ లీగల్ సెల్ నేతలు సమాధానం ఇచ్చారు. సీఎంకు ఇచ్చిన నోటుసులపై కాంగ్రెస్ లీగల్ సెల్ సభ్యులు నాలుగువారాల గడువును కోరారు. కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జి మన్నే సతీష్‌తోపాటు నవీన్, శివకుమార్, అస్మా తస్లీమ్‌లకు కూడా రెండు వారాల గడువు కోరారు. సాంకేతికపరమైన అంశాలను పూర్తిస్థాయిలో పరిశీలన చేసుకునేందుకు ఈ రెండు వారాలు గడువు కోరినట్లు తెలుస్తోంది. అలాగే ప్రస్తుతం దేశ వ్యాప్తంగా లోక సభ ఎన్నికలు జరుగుతున్నాయి. ఢిల్లీ పోలీసుల నోటీసులపై పీసీసీ లీగల్ సెల్ నేతలు సమాధానం ఇచ్చారు. సీఎంకు ఇచ్చిన నోటుసులపై కాంగ్రెస్ లీగల్ సెల్ సభ్యులు నాలుగువారాల గడువును కోరారు. కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జి మన్నే సతీష్‌తోపాటు నవీన్, శివకుమార్, అస్మా తస్లీమ్‌లకు కూడా రెండు వారాల గడువు కోరారు.

## వాలంటీర్ వ్యవస్థతో ప్రజలకు మరింత దగ్గర అవుతాం: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



తెలంగాణ రాష్ట్రంలో వాలంటీర్ వ్యవస్థ రాబోతోందని ఆర్అండ్‌బీ, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో వార్డుకో వాలంటీర్ వ్యవస్థ వ్యవస్థ రాబోతుందని. దీని ద్వారా ప్రజలకు మరింత దగ్గర అవుతావుతామని ఆయన చెప్పారు. నల్గొండ పట్టణంలోని ఎమ్ఎన్ఆర్ గార్డెన్ లో బుధవారం జరిగిన నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సీనియర్ నేత జానారెడ్డి, నల్గొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి, గుత్తా అమిత్ రెడ్డితో కలిసి మంత్రి కోమటిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ చేయకపోతే దేనికైనా సిద్ధమేనని ప్రకటించారు. దేశంలో సంకీర్ణ ప్రభుత్వం రాబోతుందని, రాహుల్ గాంధీ ప్రధాని అవుతున్నారని జోస్యం చెప్పారు. పదేళ్లలో లక్షల కోట్లు దోచుకున్న కేసీఆర్‌ను అసెంబ్లీ ఎన్నికల్లో జనం ఓడించారని.. అగ్గిపెట్టె రావు మరోసారి మోసం చేసేందుకు వస్తున్నారని అన్నారు. 26 వేల కోట్ల రూపాయల కాళేశ్వరం లోన్ అభాసుపాలయ్యిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో కేసీఆర్, కేటీఆర్ మానసిక పరిస్థితి దిగజారి పోయిందని.. బీఆర్ఎస్‌కు ఓటేస్తే మూసిలో వేసినట్టేనని పేర్కొన్నారు. నీటి కరువుకు కారణం బీఆర్ఎస్ పార్టీయేనని.. 2004లోనే 33 కిలోమీటర్ల ఎస్ఎల్‌బీసీ పూర్తి చేస్తే కేసీఆర్ ఆ ప్రాజెక్టు పక్కన పెట్టారని ఆరోపించారు. మూడేళ్లలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తి చేస్తామని హామీయిచ్చారు. హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారిని ఆరులేన్లుగా 3 నెలల్లో మొదలు పెట్టనున్నామని వెల్లడించారు. 4 నెలల్లోనే వెయ్యి కోట్లు నిధులు తెచ్చానని.. రూ.700 కోట్లతో నల్గొండ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం జరగబోతుందన్నారు. జానారెడ్డి అదృష్ట వంతుడని.. ఒక కొడుకు ఎమ్మెల్యే అయ్యాడు, మరో కొడుకు భారీ మెజార్టీతో ఎంపీగా గెలువబోతున్నారని మంత్రి వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు. గుత్తా అమిత్ రెడ్డికి మంచి రాజకీయ భవిష్యత్తు ఉందని, పార్టీలో నాయకులందరికీ సముచిత గౌరవం ఉంటుందని భరోసాయిచ్చారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి అనారోగ్య కారణాలతో మీటింగ్‌కు హాజరు కాలేకపోయారని చెప్పారు. "సీఎం వద్ద ఏ పని కావాలన్నా నేను చేసుకొస్తా.. భారీ మెజార్టీ మీరు ఇవ్వండి" అంటూ నల్లగొండ ప్రజలను కోరారు.

### కోమటిరెడ్డి అంటేనే కార్యకర్తలు

కాంగ్రెస్ కార్యకర్తల కోసం తన ప్రాణాలైన ఇస్తానని మంత్రి కోమటిరెడ్డి ప్రకటించారు. "గల్లీ నుంచి నన్ను ఢిల్లీ వరకు పంపిన మీకు నా చర్మం వలిచి చెప్పులు కుట్టించినా తక్కువే. కార్యకర్తలు అంటేనే కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. కోమటిరెడ్డి అంటేనే కార్యకర్తలు. నాకు కొడుకు లేడు.. మీరే నా వారసులు. పేద పిల్లల చదువు బాధ్యత ప్రతీక్ పౌండేషన్ తీసుకుంటుంద"ని అన్నారు.

## ఎన్టీఆర్‌కు భారతరత్న కోసం కాంగ్రెస్ కృషి చేస్తుంది.. తెలుగు తమ్ముళ్ల మద్దతు కావాలి



ఖమ్మం : లోక్ సభ ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది.. ఓవైపు ఎండ ప్రచండం.. మరోవైపు ప్రచార హోరు.. ఇలా తెలుగు రాష్ట్రాల్లో పొలిటికల్ హీట్ తారస్థాయికి చేరింది.. హామీలు.. ఓటర్లను ఆకట్టుకోవడం.. ప్రచారం.. సభలు, సమావేశాలు.. ఇలా అన్ని ప్రాంతాల్లో సందడి నెలకొంది.. ఈ తరుణంలో తెలంగాణ రాజకీయం తెలుగుదేశం వ్యవస్థాపకుడు, నటసార్వభౌముడు ఎన్టీఆర్.. తెలుగు తమ్ముళ్ల వైపు మళ్లింది. లోక్ సభ ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది.. ఓవైపు ఎండ ప్రచండం.. మరోవైపు ప్రచార హోరు.. ఇలా తెలుగు రాష్ట్రాల్లో పొలిటికల్ హీట్ తారస్థాయికి చేరింది.. హామీలు.. ఓటర్లను ఆకట్టుకోవడం.. ప్రచారం.. సభలు, సమావేశాలు.. ఇలా అన్ని ప్రాంతాల్లో సందడి నెలకొంది.. ఈ తరుణంలో తెలంగాణ రాజకీయం తెలుగుదేశం వ్యవస్థాపకుడు, నటసార్వభౌముడు ఎన్టీఆర్.. తెలుగు తమ్ముళ్ల వైపు మళ్లింది.. అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే.. తాజాగా.. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మంలోని తెలుగుదేశం కార్యాలయానికి వెళ్లారు. కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి తో కలిసి బుధవారం టీడీపీ కార్యాలయానికి వెళ్లి అందరినీ ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకున్న వ్యక్తి ఎన్టీఆర్ అంటూ.. మంత్రి పొంగులేటి ప్రశంసించారు.. అందుకే ఎన్టీఆర్‌ను ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారన్నారు. ఎన్టీఆర్‌కు భారతరత్న కోసం కాంగ్రెస్ కృషి చేస్తోందని తెలిపారు. మంచి పనులు చేసిన ఎన్టీఆర్, వైఎస్సార్‌ను ప్రజలు గుర్తుపెట్టుకుంటారంటూ వివరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తెలుగు తమ్ముళ్లు మద్దతిచ్చారు.. లోక్‌సభ ఎన్నికల్లో తెలుగు తమ్ముళ్ల మద్దతు కావాలి.. అంటూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని.. తాను, ఖమ్మం అభ్యర్థి రఘురాం పోస్ట్‌కార్డు రాశామన్నారు. కాగా.. ఇప్పటికే.. తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ కూటమిలో చేరింది. ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పోటీచేస్తున్నాయి. అంతకుముందు జరిగిన తెలంగాణ ఎన్నికల్లో పోటీచేయొద్దని చంద్రబాబు నిర్ణయించుకున్నారు. అప్పుడు ఎన్డీఏ కూటమిలో చేరలేదు.. ఇప్పుడు ఎన్డీఏ కూటమిలో కొనసాగుతున్నారు. కానీ.. తెలంగాణలో మాత్రం ఏ పార్టీకి కూడా మద్దతును ప్రకటించలేదు.

## అది తప్పని రుజువు చేస్తే.. రేపు ఎమ్మెల్యే పదవి రాజీనామా చేస్తా: కేటీఆర్



హైదరాబాద్ : బడా కార్పొరేట్లు అయినా అదానీ, అంబానీలకు పద్నాలుగున్నర లక్షల కోట్ల రుణాలను మోదీ మాఫీ చేయలేదని .. ఇదే బండి సంజయ్, కిషన్ రెడ్డి రుజువు చేస్తే.. రేపే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. మే డే సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మాట్లాడారు. 2019 మార్చిలో కరోనా వచ్చింది. అప్పుడు దేశమంతా అల్లకల్లోలం. రవాణా సౌకర్యాలు స్తంభించిపోయిన పరిస్థితి. పిల్లలను ఎత్తుకుని, సూట్ కేసుల మీద పిల్లలను కూర్చోబెట్టుకొని హైవేల మీద వెళ్లిన పరిస్థితి. ఆ రోజులు మరిచిపోవద్దు. అప్పుడప్పుడు మరిచిపోయి లంగలకు ఓట్లు వేస్తే మన నెత్తి మీద కూర్చుంటారు. ఆనాడు మోదీ కార్మికులను పట్టించుకోలేదు. రైళ్లు, బస్సులు పెట్టమంటే చలనం లేదు. హృదయం లేని మనిషి నరేంద్ర మోదీ. కార్మికులను, కర్షకులను మోదీ చావగొట్టిండు అని కేటీఆర్ పేర్కొన్నారు. మన దేశంలో పెట్రోల్, డీజిల్ దొరకదు. ముడి చమురును తీసుకొచ్చి ప్రాసెస్ చేసి అమ్ముతుంటారు. అయితే 2014లో నరేంద్ర మోదీ ప్రధాని అయినప్పుడు ముడి చమురు బ్యారెల్ ధర 100 డాలర్లు.. ఇవాళ 84 డాలర్లు. ముడి చమురు ధర తగ్గితే పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గాలి కదా..? మోదీ దేవుడు కాబట్టి పెరిగినవి. డిజీల్, ప్రెటల్‌పై రాష్ట్రంలో పన్ను పెంచలేదు. సెస్‌ల పేరు మీద సుంకాలు వేసి పెట్రోల్, డిజీల్ ధర పెంచిండు మోదీ.

# నిరుపేదల సంక్షేమ భారతీయ జనతా పార్టీ ధ్యేయం : ఈటల రాజేందర్



మల్కాజ్గిరి మే 1, తెలంగాణ నుండి ఫోకస్ : నిరుపేదల సంక్షేమమే భారతీయ జనతా పార్టీ ద్వేయమని అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోదీ ఎందుకు ఓటు వేయాలని డిబేట్ దేశవ్యాప్తంగా జరుగుతోంది. నేను చిన్నతనంలో విద్యార్థి దశ నుండి రాజకీయాలను చూస్తున్నాను. ఎప్పుడూ సంకీర్ణ రాజకీయాలే ఉండేవి. నేడు రాజకీయాలలో మంచి మార్పులు కనిపిస్తున్నాయి. లోక్‌సత్తా నాయకుడు జయప్రకాశ్ నారాయణ వంటి వారు కూడా ప్రధాని మోదీని బలపరుస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది. కేసీఆర్‌కు ప్రధాని మోదీని విమర్శించడానికి ఏడేళ్లు పట్టింది. కానీ రేవంత్ రెడ్డికి మూడు నెలలు మాత్రమే పట్టింది. ప్రధాని మోదీని విమర్శించిన వారి గతేమయ్యిందో మనకు తెలుసు. ప్రధాని మోదీ మామూలు వ్యక్తి కాదు. అతడు ఒక శక్తి. ఎన్నాళ్లుగానో పేరుపొందిన బీజేపీ పార్టీలో సీటు సంపాదించడమే కాదు. మొదటి సారి ఎమ్మెల్యే అయినప్పుడే గుజరాత్ వంటి పెద్ద రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారు మోదీ. గుజరాత్ మోడల్‌లో దేశాన్ని అభివృద్ధి చేయాలని బీజేపీ అధిష్టానం ఆయనను అభ్యర్థిస్తే దేశ రాజకీయాలలో కాలు పెట్టారు. ఇక్కడా అదే విచిత్రం మొదటి సారి ఎంపీగా గెలుస్తూనే ప్రధాని పదవిని అలంకరించారు. బీజేపీ పార్టీ 273 సీట్లు 2014లో సాధించింది. అంతేకాదు 2019లో మరోసారి ప్రధానిగా 300 పై చిలుకు సీట్లు సాధించారు. యధారాజా తథా ప్రజా అన్నట్లు ప్రజలందరూ కూడా ఎలాంటి అవినీతి లేకుండా నిజాయితీగా ఓట్లు వేసి, వారసత్వరాజకీయాలను తరిమి కోట్టారు. మోదీ ఏనాడూ అమలు కాని హామీలు ఇవ్వలేదు. సముద్రగర్భంలో పుట్టిన కెరటాలు తీరాన్ని ఎలా తాకుతాయో, ప్రజాగర్భంలో పుట్టిన నినాదం అబ్ కీబార్ మోదీ సర్కార్. ఒకప్పుడు గొప్ప దేశంగా విలసిల్లిన భారత్‌ను మళ్లీ విశ్వగురు స్థానంలో నిలబెట్టారు ప్రధాని మోదీ. మూడవ ప్రపంచ దేశంగా ఉండే భారత్‌ను నేడు ప్రపంచంలోనే ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టారు ప్రధాని మోదీ. నరేంద్రమోదీకి ఎందుకు ఓటు వేయాలో రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో చిక్కుకున్న విద్యార్థుల తల్లిదండ్రులను అడగండి చెప్తారు. జీ-20 సమావేశాల తర్వాత భారతదేశం ప్రపంచంలోనే గొప్ప పేరు సంపాదించుకోవడంలో మోదీ పాత్ర ఎంతో ఉంది. అమెరికా పార్లమెంటులో ప్రధాని మోదీ మాట్లాడితే అమెరికా సెనెటర్లు లేచి చప్పట్లు కొట్టడం మనకు తెలుసు. నాయకునికి సమాజం పట్లు, ప్రజల పట్ల, దేశం పట్ల ఎంత కమిట్‌మెంట్ ఉందనేది మోదీని చూస్తే తెలుస్తుంది. ఆయన ఒకటే చెప్తారు. బతికితే మీకోసం బ్రతుకుతా, చనిపోతే మీకోసం చనిపోతా అంటారు ప్రధాని మోదీ భారత్ నేడు ఇతర దేశాలు కన్నెత్తి చూడలేని పరిస్థిలో ఉంది. గతంలో ప్రతీ వస్తువూ ఇది ఇంపోర్టెడ్ అని గొప్పగా చెప్పుకునే వస్తువులు నేడు దేశంలోనే ఉత్పత్తి అవుతున్నాయి. నేడు దేశంలోని రైల్వే స్టేషన్లు, బస్సు స్టేషన్లు ఆధునిక సౌకర్యాలతో అంతర్జాతీయ స్థాయిలో రూపుదిద్దుకుంటున్నాయి. ఎయిమ్స్ ఆసుపత్రులు గతలో 3 మాత్రమే ఉండేవి. కానీ ఇప్పుడి 17కు చేరాయి. మన సంస్కృతికి, సంప్రదాయాలకు ముప్పు తెచ్చే అంశాలను పక్కకి నెట్టి, దేశాభివృద్ధి కోసం కలిసి కట్టుగా పని చేద్దాం. మోదీ గారిని గెలిపించుకుంటే మన దేశం ఇంకెంతో అభివృద్ధి చెందుతుంది.

# ప్రజల సంక్షేమ కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



మల్కాజ్గిరి మే 1, తెలంగాణ నుండి ఫోకస్ : పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారులిమల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని శ్రీమతి పట్నం సునీత మహేందర్ రెడ్డి లి తరపున బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గం లో లిజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి అధ్యక్షతన, పార్లమెంటు ఇంఛార్జ్ మైనంపల్లి హన్మంత రావు,నియోజకవర్గ ఇంఛార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భారీ రోడ్ షో, కార్నర్ మీటింగ్ లలో పాల్గొన్నారు. ఈ కార్నర్ మీటింగ్ లో లి ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి లి మాట్లాడుతూ మన రాష్ట్రానికి ఏమీ ఇవ్వకుండా మోసం చేసిన బి జే పి కి గానీ, మాయలమారి బి ఆర్ ఎస్ పార్టీ లకు గానీ ఓటు వేస్తే అది గోదాట్లో వేసినట్లేనని, ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్నర్ మీటింగ్ లో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కదం తొక్కారు.

# కాంగ్రెస్ బస్ ఫ్రీ ఇస్తే బీజేపీ వస్తే బాధలు ఫ్రీ సంక్షేమం సర్కారు కావాల్నా సంక్షోభం కావాల్నా

శేరిలింగంపల్లి: మే 1, తెలంగాణ నుండి ఫోకస్ : తెలంగాణలో రేవంత్ ప్రభుత్వం మహిళలకు బస్సు సౌకర్యం ఫ్రీగా కల్పిస్తే, మోడీ సర్కారు బాధలు ఫ్రీగా కల్పిస్తుందని వాపోయారు. కాంగ్రెసు ప్రభుత్వంతో సంక్షేమం గ్యారెంటీ అని చెప్పగా, బీజేపీ వస్తే సంక్షోభం గ్యారెంటీ అని చెప్పారు. బుధవారం కాంగ్రెస్? పార్టీ శేరిలింగంపల్లిలో నిర్వహించిన రోడ్? షోలో కాంగ్రెస్? అభ్యర్థి డాక్టర్? గడ్డం రంజిత్? రెడ్డి పాల్గొని ప్రసంగించారు. సీఎం రేవంత్‌కు అన్యాయంగా ఢిల్లీ పోలీసులతో నోటీసులను ఇప్పించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వంపై పోరాడుతున్నందుకే రేవంత్?రెడ్డిపై కేసులు పెట్టారని మండిపడ్డారు. ఒక్కసారి జైలుకు పంపినందుకే రేవంత్... ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారని%ా% మరి ఇప్పుడు ఢిల్లీ పోలీసులు తీసుకెళితే, ఇంకెంత స్థాయికి వెళతారో చూడాలన్నారు. తమకు గతంలో అండగా ఉన్నానని, ఇప్పుడు గెలిపిస్తే రెట్టించిన ఉత్సాహంతో మీకు మరిన్ని సేవలందిస్తానని తెలిపారు. గతంలో ఎంపీగా ఉన్న కొండా విశ్వేశ్వరరెడ్డి ఈ ప్రాంతానికి ఏం ఒరగబెట్టారని ప్రశ్నించారు. కరోనా సమయంలో ఆయన ఇంటి నుంచి బయటకే రాలేదని విమర్శించారు. శానిటైజర్ పూసుకుని ఇంట్లో పడుకున్నారని చెప్పారు. ఆయన ఏ ఒక్కరికీ అపాయింట్‌మెంట్ ఇవ్వరని తెలిపారు. తాను మీకు తలలో నాలుకలా ఉంటానని... కష్ట నష్టాల్లో పాలుపంచుకుంటానన్నారు. అందుకే ఈ చేవెళ్ళ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటేయాలని కోరారు.

చేవెళ్లకి టైం ఇస్తున్న రేవంతన్నకు థ్యాంక్స్

తమ చేవెళ్ళ కోసం ఇన్ని గంటలు టైం ఇస్తున్న రేవంత్ అన్నకు థ్యాంక్స్? చెప్పారు. తమ కోసం ఇన్నిగంటలపాటు ఓపిగ్గా ఎదురు చూసిన అక్కలకు, అన్నలకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇదే ఓపికతో ఈనెల 13న కచ్చితంగా హస్తం గుర్తుకే ఓటేసి, తనను గెలిపించాలన్నారు.

# చేవెళ్లలో సినీ సాహితికి గ్లాసు

**హైదరాబాద్, మే 1 :** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల వేడి రాజుకుంది. భానుడు భగ భగ మండుతున్నప్పటికీ, అభ్యర్థులు జోరుగా ప్రచారం కొనసాగిస్తున్నారు. ఊరూ వాడా తిరుగుతూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. తెలంగాణతో పాటు ఆంధ్ర ప్రదేశ్ లోనూ పలువురు సినీ తారలు ఎన్నికల బరిలో నిలిచారు. అసెంబ్లీతో పాటు పార్లమెంట్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు. పవర్ స్టార్ పవన్ కల్యాణ్, నటసింహం నందమూరి బాలకృష్ణ, నటి రోజా ఎన్నికల సంగ్రామంలోకి దిగారు. ఈ ముగ్గురు అసెంబ్లీ అభ్యర్థులుగా పోటీకి దిగారు. ఇక తెలంగాణలోనూ ఓ సినీ నటి లోక్ సభ ఎన్నికల బరిలో నిలిచింది. ఆమె మరెరో కాదు నటి సాహితీ దాసరి. 'మా ఊరి పొలిమెర', 'పొలిమెర 2' సినిమాల్లో కీలక పాత్ర పోషించింది సాహితీ దాసరి. ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దిగింది. ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసింది. ఆమె నామినేషన్ ను ఎన్నికల అధికారులు యాక్సెప్ట్ చేశారు. 29 ఏండ్ల సాహితీకి గాజు గ్లాస్ గుర్తును కేటాయించారు. ఈ విషయాన్ని సాహితి సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. తనకు ఈసీ గాజు గ్లాస్ కేటాయించినట్లు వెల్లడించింది. అందరూ తనకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేసింది. అయితే, గాజు గ్లాస్ సింబల్ ను చూసి చాలా మంది కన్ఫ్యూజ్ అవుతున్నారు. ఆమె జనసేన నుంచి బరిలోకి దిగుతున్నారా?





అని అపోహపడుతున్నారు. అయితే, తాను ఇండిపెండెంట్ అభ్యర్థిగానే బరిలోకి దిగినట్లు తెలిపింది సాహితీ. ఈ గాజు గ్లాస్ గుర్తు ఆమెకు కలిసి వచ్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. జనసేన కార్యకర్తలు కూడా తనకు ఓటు వేసే ఛాన్స్ ఉ ందంటున్నారు.చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో ఆయా పార్టీల నుంచి బలమైన అభ్యర్థులు బరిలో ఉన్నారు. బీజేపీ నుంచి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పోటీలో ఉండగా, కాంగ్రెస్ నుంచి రంజిత్ రెడ్డి బరిలోకి దిగారు. బీఆర్ఎస్ నుంచి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పోటీకి దిగారు. వీరితో సాహితీ దాసరి పోటీ పడటం విశేషం. అత్యంత బలమైన అభ్యర్థుల మధ్య ఆమెకు ఎన్ని ఓట్లు పడే అవకాశం ఉంది? అనేది ఆసక్తికరంగా మారిందితొలుత షార్ట్ ఫిలిమ్స్ తో మంచి గుర్తింపు తెచ్చుకున్నది సాహితీ దాసరి.

# పారదర్శకంగా లోక్ సభ ఎన్నికల నిర్వహణకు చర్యలు : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్




పెద్దపల్లి, మే -01: లోక్ సభ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి బ్యాలెట్ పేపర్ ముద్రణ, హెూం ఓటింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ లు జె.అరుణశ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, పార్లమెంట్ స్థానానికి పోటిలో ఉన్న అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన అదనపు బ్యాలెట్ యూనిట్లు ర్యాండమై జేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఈవిఎం యంత్రాలపై బ్యాలెట్ పత్రాల కమీషనింగ్ కు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుంచి అవసరమైన మేర పోస్టల్ బ్యాలెట్ పేపర్లు అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా పంపిణీ చేయాలని సూచించారు. పారదర్శకంగా హెూం ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేసేందుకు అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైన బృందాలను ఏర్పాటు చేయాలని, మే 3 నుంచి మే 6 వరకు మొదటి విడత, మే 8న రెండవ దశ హెూం ఓటింగ్ పూర్తి చేయాలని, హెూం ఓటింగ్ షెడ్యూల్ సమాచారం ముందస్తుగా సంబంధిత ఓటర్లకు అందించాలని, ఇంటి వద్ద ఓటు వేసే సమయంలో ఓటు గోప్యత కాపాడేలా చూడాలని, మొత్తం ప్రక్రియ వీడియోగ్రఫీ చేయాలని అన్నారు. ప్రతి పార్లమెంట్ పరిధిలో తుది ఓటర్ జాబితా రూపొందించామని, ప్రతి ఓటర్ కు ఓటర్ సమాచార స్లిప్పు పంపిణీ అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, వేసవి కాలంలో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఓటర్ లైన్ల వద్ద నీడ కల్పించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని, జిల్లాలో వెబ్ క్యాస్టింగ్ చేస్తున్న పోలింగ్ కేంద్రాల వివరాలు సమర్పించాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సిసి కేమేరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఓటరు తుది జాబితా రూపొందించి గుర్తింపు పొందిన పార్టీ అభ్యర్థులకు అందజేశామని, ఓటర్ సమాచార స్లిప్పులను ప్రతి ఓటర్ కు అందేలా బూత్ స్థాయి అధికారులతో పంపిణీచేస్తున్నామని, హెూమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే వారి వివరాలు ఓటర్ జాబితాలో స్పష్టంగా మార్క్ చేశామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో పెండింగ్ లో ఉన్న 6400 ఓటరు గుర్తింపు కార్డులు మరో 5 రోజుల్లో వస్తాయని, వాటిని త్వరితగతిన పంపిణీ చేస్తామని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో 42 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, మొత్తం 3 బ్యాలెట్ యూనిట్లు అవసరం అవుతాయని, 1000 బ్యాలెట్ యూనిట్లు కొత్తగా వచ్చాయని, ఫస్ట్ లెవల్ చెకింగ్ పూర్తి చేసి ర్యాండమైజేషన్ ప్రక్రియ 2 రోజుల్లో పూర్తి చేస్తామని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల కోసం ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ లను ఏర్పాటు చేశామని, హెూమ్ ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన బృందాలను ఏర్పాటు చేశామని, మే 3 నుంచి హెూమ్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభిస్తామని, ఓటర్ల సీక్రసీ సంరక్షణకు చర్యలు తీసుకుంటామని, హెూమ్ ఓటింగ్ షెడ్యూల్, వివరాలు పోటీలో ఉన్న అభ్యర్థులకు అందజేశామని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఈవిఎం యంత్రాల డిస్ట్రిబ్యూషన్,రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, రిసెప్షన్ కేంద్రం నుంచి కౌంటింగ్ స్ట్రాంగ్ రూమ్ కు పోలింగ్ సామాగ్రి తరలించేందుకు ప్రణాళిక బద్ధంగా కట్టుదిట్టమైన భద్రతతో ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో రెండు కౌంటింగ్ కేంద్రాలు ఉంటాయని అన్నారు.

# అంతర్జాతీయ మేడే సందర్భంగా వేములవాడలో జెండా ఎగరవేసిన పొలాస నరేందర్




రాజన్న సిరిసిల్ల జిల్లా, తెలంగాణ నుండి ఫోకస్ ప్రతినిధి :ఈ రోజు ప్రపంచ కార్మిక దినోత్సవం సంధర్భంగా వేములవాడ మండల హమాలీ కార్మిక కార్యాలయం ముందు సంఘ గౌరవ అధ్యక్షులు పొలాస నరేందర్ జెండాను ఎగురవేశారు. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కార్మికులు చాలీ, చాలని కూలీలతో, వేతనాలతో కస్టాలతో జీవనాన్ని సాగిస్తున్నారని నరేందర్ అన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు చెపట్టుచున్న సంక్షేమ పథకాలు ముందుగా అన్ని వర్గాల కార్మికులకు అందేలాగ చుడాలన్నారు. ముందుగా కార్మికులకు ఇండ్ల స్థలాలను, డబుల్ బెడ్ రూమ్ లను, కూలీలను, వేతనాలను పెంచాలని, అన్ని రకాల పెన్షన్లు అందించాలని, ఉచిత విద్య, వైద్యమ్, ప్రమాద భీమా వంటి సౌకర్యాలు కల్పించి వాటిని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాలను నరేందర్ కోరారు. జెండా కార్యక్రమంలో పాల్గొన్నవారు గజ్జెల శేఖర్ అధ్యక్షులు, కార్యదర్శి గుండమ్ బాలయ్య సంఘ నాయకులు లచ్చయ్య, శంకర్,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఈసీ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన ఉండాలి



సిరిసిల్ల/వేములవాడ, మే 1, తెలంగాణ నుండి ఫోకస్ ప్రతినిధి :: లోక్ సభ ఎన్నికల పోలింగ్ పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల కమిషన్(ఈసీ) మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాల్లోహా నిర్వర్తించాల్సిన బాధ్యతలపై ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు , ఓపీఓలకు సిరిసిల్ల పట్టణంలోనీ గీతా నగర్ జిల్లా పరిషత్ ఉ న్నత పాఠశాల, వేములవాడ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో శిక్షణా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ డే రోజు ప్రిసైడింగ్ ,సహాయ ప్రిసైడింగ్ అధికారులు చేయాల్సిన విధులపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల కమీషన్ నిర్దేశించిన నియమ, నిబంధనల పై ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలుహా అవగాహన కలిగి ఉంటే నమ్మకం తో పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించవచ్చని పేర్కొన్నారు. హ్యాండ్ బుక్ ఫర్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్ బుక్ లోని అన్ని నిబంధనలను జాగ్రత్తగా చదవాలని సూచించారు. ఎన్నికల సమయంలో పాటించాల్సిన విధులపై ఎన్నికల కమిషన్ అందించే పుస్తకాలను సంపూర్ణంగా చదవాలని, ముఖ్యమైన సెక్షన్, నిబంధనలు హైలైట్ చేసుకోవాలని, మనం నిబంధనల ప్రకారం ప్రవర్తిస్తే ఎలాంటి ఇబ్బందులు ఎదురుకావని స్పష్టం చేశారు.హా పోలింగ్ జరిగే సమయంలో పోలింగ్ కేంద్రాల్లో పాటించాల్సిన నిబంధనలు, కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాట్ మధ్యలో కనెక్షన్, ఓటింగ్ కంపార్ట్మెంట్ రూపొందించడం, ఓటరు గోప్యంగా తన ఓటు హక్కు వినియోగించేందుకు అవకాశం కల్పించడం వంటి ఏర్పాట్లపై ప్రెసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు తీసుకోవాల్సిన చర్యలు, వారికి ఉన్న హక్కులు, బాధ్యత లను సంపూర్ణంగా తెలుసుకొని ప్రతి పోలింగ్ అధికారికి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. గత ఎన్నికల సమయంలో ఎదురైన సమస్యలు, అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అవి పునరావృతం కాకుండా వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై చర్చించాలని పేర్కొన్నారు. మాక్ పోలింగ్ కు ఏజెంట్ లు రాకపోతే అనుసరించాల్సిన విధానం, మాక్ పోల్ నిర్వహణ, పోలింగ్ పూర్తి అయిన తర్వాత చేయాల్సిన పనులపై వివరించారు. పోలింగ్ రోజు ఏమైనా సందేహాలు ఉన్న, సమస్యలు ఎదురైనా సెక్టార్ అధికారులకు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. కాగా ఈ శిక్షణ కార్యక్రమాలు నేడు (గురువారం) కూడా కొనసాగనున్నాయి. కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఏఆర్ఓలు పూజారి గౌతమి, రాజేశ్వర్, సిరిసిల్ల ఆర్డీఓ రమేష్, సీపీఓ పిబి శ్రీనివాస చారి, తహసీల్దార్లు షరీఫ్ మొహినోద్దీన్ మహేష్ కుమార్, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి అభ్యర్థిని గెలిపించుకోవాలి : మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లిలిదయాకర్ రావు



హనుమకొండ వర్ధన్నపేట మే 1 తెలంగాణ నుండి ఫోకస్ కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసే అభ్యర్థిని గెలిపించుకోవాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు వర్ధన్నపేట నియోజక వర్గం వర్ధన్న పేట మండలం ధమ్మన్నపేట గ్రామం లో బుధవారం ఏర్పాటు చేసిన భారత రాష్ట్ర సమితి కార్య కర్తల సమావేశం లో పాల్గొన్నారు అనంతరం భారత రాష్ట్ర సమితి వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ అభ్యర్థిలిడాక్టర సుధీర్ కుమార్‌లి కలిసి ప్రచార నిర్వహించారు..

Edited, Printed, Published and Owned by B. Narsingh, Printed at Vijetha Graphics & Offset Printers, H.No. 19-6-109, Godavarkhani,Karimnagar, Telangana State.
Published at H.No. 15-4-76/4, Jawaharnagar, Godavarikhani, Karimnagar, Telangana State,. Editor B. Narsingh, Email : kranthi995@gmail.com, tnfocus5@gmail.com
Website : telangananundifocus.com Cell : 7995282199, 9959954795.